## మహిళల భాగస్వామ్యంతో సమాజంలో సంపదను సృష్టించవచ్చు

- సమాజంలో కుటుంబ వ్యవస్థకు మూలం స్త్రీ
- జ్ఞానం మనిషిని ఉన్నత స్థానాల్లో నిలబెడుతుంది
- టీటీడీ అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి
- మహతిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- 12 మందికి పద్మావతి అవార్డులు ప్రదానం



8 లో


18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 8 మార్చి 2025 | పేజీలు 9


## మా గ్రూపులు... మా రాజకీయాలు.. మేమే మోనార్కులం



### మమ్ములను అడ్డుకునేది ఎవరు
### జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కొనసాగుతున్న గ్రూపు రాజకీయం
### గ్రూపు లీడర్ అవతారంలో ప్రోగ్రాం ఆఫీసర్...
### నకిలీ బిల్లులతో ప్రభుత్వ సొమ్ము స్వాహా చేస్తున్న వైనం

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గ్రూపు రాజకీయాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోస్తున్న గ్రూపు కో లీడర్లు తమ శాఖలో తామే మోనార్కుల మని మా ఆగడాలను అడ్డుకునే వారు ఎవరు ఉన్నారన్న ధీమాతో గ్రూపు రాజకీయాలను జిల్లా వ్యాప్తంగా విస్తరింప చేస్తున్నారు. ఈ గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోస్తున్న ఓ జిల్లాస్థాయి ప్రోగ్రాం ఆఫీసర్ గ్రూపుకు లీడర్ల లో కీలక లీడర్గా వ్యవహరిస్తూ ప్రభుత్వ సొమ్మును వివిధ రకాల బినామీ బిల్లులతో ఆ శాఖ ఉన్నతాధికారిని మభ్యపెట్టి లక్షల్లో స్వాహా చేస్తున్నాడని తెలుస్తోంది. ఈ ప్రోగ్రాం ఆఫీసర్ గత ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి సుమారు కోటి రూపాయలకు పైగా అక్రమంగా సంపాదించుకున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయి ప్రోగ్రాం ఆఫీసర్‌గా చూస్తున్న శాఖకు ఇతనికి కేటాయించిన వాహనానికి అద్దె రూపంలో నెలసరి సుమారు 35 వేల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తోంది అందుకు సంబంధించిన వాహనాన్ని అద్దె రూపంలో ఎల్లో బోర్డు ద్వారా వాహనాన్ని పెట్టుకోవాల్సి ఉంది అయితే ఇతగాడు తన సొంత వాహనాన్ని పెట్టు కొని శాఖకు సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించకుండా సొంత పనులకు వినియోగించుకుంటూ నెలసరి ప్రభుత్వం చెల్లించే రూ.35వేలను తన ఖాతాలోకి మళ్ళించుకుంటున్నాడని తెలుస్తోంది. ఈ వాహనాన్ని అతను పనిచేస్తున్న శాఖలో మరో ఇద్దరికి కూడా ఇవ్వాల్సి ఉన్న ఇతను వారికి ఇవ్వకుండా ఇతనే వాడుకోవడం జరుగుతోంది. అలాగే ఈ గ్రూపు లీడర్ గతంలో ఎల్సిడిసి నిధులను సైతం అప్పనంగా దోచుకున్నాడని కూడా అదే శాఖలో పనిచేస్తున్న కొంతమంది గుసగుసలాడుతున్నారు. ఎల్‌సిడిసి నిధులను నిబంధనల మేరకు వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని క్షయ, కుష్టు నిర్మూలనకు సంబంధించిన కుష్టు వ్యాధులకు సంబంధించిన వారిని గుర్తించడంలో ఫీల్డ్ వర్క్ చేసే ఆశా వర్కర్లకు వెయ్యి రూపాయలు చొప్పున కేటాయించవలసి ఉంటుంది అయితే ఇతగాడు గత ఏడాదికి ముందు గత ప్రభుత్వ హయాంలో ఇందుకు సంబంధించిన సుమారు రూ.14లక్షలను ఏ ఒక్కరికి ఇవ్వకుండా వివిధ వస్తువుల కొనుగోలు పేరుతో నిధులను గోల్మాల్ చేసి అందులో సైతం తన చేతివాటాన్ని ప్రదర్శించాడని కూడా తెలిసింది. ఇతగాడు చెప్పిన పనులు చేసే వారికి అండగా ఉంటూ వారు చేసే పనులలో కొంత వాటాను తనకు ఇచ్చే విధంగా కూడా మలచుకున్నాడు. అయినవారికి ఆకుల్లో కాని

మిగతా 8లో

### వేసవి దృష్ట్యా
## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి

- జిల్లాలో మరమ్మత్తులకు గురి అయిన బోర్లు, చేతి పంపులు వినియోగంలోకి తీసుకురావాలి
- పంచాయతీల వారీగా తాగునీటి వనరుల పరిస్థితులపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి
- కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నందు జామ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ మౌర్యతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ, డిఈ, ఏఈఈతో తాగు నీటి ఎద్దడి నివారణపై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున మండలాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో అన్ని



మిగతా 2లో

## పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలి

- పార్టీ పతాకావిష్కరణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సూచన
- బజేపీలో చేరిన పలువురు యువకులు



8 లో


## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

### 34 దుంగలు, రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బద్వేలు అటవీ ప్రాంతంలో 34 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురుస్మగ్లర్లను టాస్క్ ఫోర్స్‌పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్



మిగతా 2లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (శనివారం)
సెహరి : 5.09 (ఆదివారం)

## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో,ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్ గురువారం నుంచి బద్వేలు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. సి.రామాపురం సమీపంలో ఎద్దులబోడు వద్ద రెండు మోటారు సైకిళ్లపై ముగ్గురు వ్యక్తులు కనిపించారు.వీరు టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. ఆ చుట్టుపక్కల పరిశీలించగా 34 ఎర్రచందనం దుంగలు లభించాయి.పట్టుబడిన వారిని కడప జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారి నించి మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దుంగలతో సహా స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. వీటి విలువ 35 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసును ఎస్ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యధా విధిగా ప్రజా విజ్ఞప్తుల దినం

### ఆధార్‌కార్డు జత చేయండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా ప్రజలు తమ అర్జీలకు ఆదార్ కార్డులు జత చేయాలని ఎంఎల్‌ఏ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రతి శనివారం నిర్వహించే గ్రీవెన్స్ డే నేడు యదా విధిగా ఉంటుందని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిసునీల్‌కుమార్ అందు బాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను అధికారులకు తెలిపి పరిష్కరించబడునని పేర్కొన్నారు.

## జాతరపై సబ్ కలెక్టర్ సమీక్ష సమావేశం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, తూర్పుకనుపూరు గ్రామంలో వెలసియున్న



ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఈనెల 25 నుండి 28 వరకు జరగనున్న సందర్భంగా సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో శుక్రవారం జాతర ఏర్పాట్లపై డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి గీతకుమారి,కార్యనిర్వహన అధికారి నవీన్ కుమార్,చిల్లకూరు, కోట తాసిల్దార్లు శ్రీనివాసులు, జయజయరావు,దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎక్సైజ్ శాఖ సి.ఐ షరీనా,ఆలయాకమిటీ ఛైర్పర్శన్ సిద్దారెడ్డి ఇంద్రశేనారెడ్డి,దువ్వూరు వినయ్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, నెలటూరు చిరంజీవి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ఎంపీడీఓ పరిశీలన



**వాకాడు మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వాకాడు గ్రామంలోని చర్చి కాంపౌండ్ దగ్గర ఐదు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈనెలాఖరు లోపల మండలంలోని నిర్మాణం చేపడుతున్న కొత్తగా అన్ని సిమెంట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు, అదేవిధంగా సిమెంట్ రోడ్లు ఎలాంటి అవకతవకులు జరగకుండా నిబంధనలు ప్రకారం వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ సహాయకులు వసుధ, వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్ పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వ రసిద్ధి వినాయక స్వామి వారిని శు క్రవారం ఉదయం ప్రముఖ సినీ నటుడు పృద్విరాజ్ దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేద పండితులచే అశీర్వచనం చేసిన తరువాత ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు, అందజేశారు. ఈ కార్యక్ర మంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.



## వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయని, భూగర్భ జలాలు కూడా అందుబాటులో ఉన్నాయని, ఎటు వంటి ఆందోళన చెందాల్సిన పనిచేలేదని, అయితే ఆయా నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నా ముందుగానే స్పందించి ఆయా ప్రాంతాలకు సురక్షితమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా సంబందిత అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఆర్.డబ్ల్యు.ఎస్, సంబందిత అధికారులు జిల్లాలోని అన్ని బోరు బావులు, చేతిపంపులు, గ్రామీణ నీటి సరఫరా పథకాలు, ప్రజానీటి సరఫరా పథకాలు అన్ని సక్రమంగా పనిచేసేలే చూడాలని, వాటి మరమత్తులు వెంటనే చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని అమలు పర్చాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన త్రాగునీటిని పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉండాలని, క్రాష్ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ద పెట్టి త్వరగా పూర్తి చేసి వేసవి ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఈఓ రవి కుమార్ నాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ భాస్కర్ నాయుడు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నగరంలోని అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం

### స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని ఏ ప్రాంతంలో ఏమి జరిగినా తెలిసేలా అన్ని ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భాగంగా నగరంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను శుక్రవారం ఉదయం స్మార్ట్ సిటీ, నగరపాలక సంస్థ, పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు. పలు మార్పులను అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ.సి.సి.సి)ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో అన్ని ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ముఖ్యంగా నగరంలోని ఏమి వస్తున్నాయి, వెళుతున్నాయి, తెలుస్తాయని తెలిపారు. నగరంలో ఎక్కడైనా రోడ్లపైన చెత్త వేసినా, చెత్త వాహనాలు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయి, ఫుట్ పాత్ లు ఆక్రమించినా, ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా, ఏవైనా నేరాలు జరిగినా తెలుసుకుని అరికట్టేందుకు వీలుంటుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి లు బాలాజి, మూర్తి, స్మార్ట్ సిటీ, పోలీసు, ఏఈకామ్ ప్రతినిధులు అన్నారు.



## కురుబ జాతరకు రావాలని జగన్ మోహన్ రెడ్డికి ఆహ్వానం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కోలమడుగు పంచాయతీ కదిరి ముత్తనపల్లి గ్రామంలో శ్రీ సిద్దేశ్వర స్వామి పెద్ద దేవర జాతర ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని, ఈసారి పెద్ద కురుబ జాతర మార్చి 10 వ తారీఖు నుండి 15 తారీకు వరకు జరగనున్నట్లు తెలిపారు. ఇందులో సుమారు మూడున్నర వేల నుండి నాలుగు వేలు బండ్లు ఈ జాతర కు హాజరవుతారని ధర్మకర్త తెలిపారు.ఈ ఈ పెద్ద జాతరకు రావాలని మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ సిద్దేశ్వర స్వామి ధర్మకర్త మాజీ సింగల్ విండో అధ్యక్షులు మునిరత్నం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, శ్రీరాములు, పంచాయతీ సర్పంచ్ మంజునాథ్ జ్ఞానేంద్ర,,సిద్ధప్ప, జయప్ప, పలువురు కురుబ కులస్తుల పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు అరికడదాం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు అరికట్టాల్సిన ఆవశ్యకత ఎతంఐనా ఉందని సిడిపిఓ మెహబూబి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం చిల్లకూరు గ్రామంలోని అరుందతీయవాడ, గిరిజన కాలనీలోని అంగన్‌వాడి కేంద్రాల్లో మహిళా దినత్సవం సందర్భంగా చిన్నారులకు వివాహాలు చేయడం వలన రక్త హీనత, అకాల మరణాలు పురిటి పిల్లల సమస్యలు ఆ కుటంబాలు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని తెలిపారు. బాల్య వివాహాలు, బాలింతలు చిన్నారుల ఆరోగ్యంపై అవగాన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారు లు, బాలింతలు, గర్భవతులకు అందిస్తున్న పౌష్టికాహారం అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుక మాట్లాడుతూ బాలింతల ఆరోగ్యం బాలికల సంతోషంపై చిన్నారులు తల్లులు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడ తమ పిల్లలకు చిన్న వయస్సులో వివాహాలు చేయకుండా సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగ్‌వాడి కార్యకర్త సుజాత, కమల, ప్రసన్న, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాలిచెర్ల వారి పాళెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రింటర్‌ను బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత వరిధిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించడం కోసం తమ సంఘం తోడ్పడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. దాతలను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్, సంఘం సభ్యులు వరిథిరెడ్డ రామ్మోహన్ రెడ్డి, కె.సనత్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి, మూలి హరినాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్ర, వివి.కుమార్, మాధవయ్య, ప్రజేంద్ర, సుగుణ, సురేంద్ర, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దు : డీఎస్పీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** వాహనాలు నడిపే సమయంలో అనవసర ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని డిఎస్‌పి గీతాకుమారి పేర్కొన్నారు. శుక్రవారం 16వ నంబర్ జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. జాతీయ రహదారిపై నారాయణ ఇంజనీరింగ్ కళాశాల వైపు నుంచి మినీ బైపాస్ మార్గంలో చిల్లకూరు వైపు వ్యతిరేక మార్గంలో వస్తున్న పలు వాహనాలకు జరిమాన విధించారు. వాహనాలకు వ్యతిరేక మార్గంలో ప్రయాణించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుదని తెలిపారు. దీంతో కుటుంబాలు ఇబ్బందుల్లో పడతాయని తెలిపారు.



## స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, ప్రతిరంగంలో పురుషులతో సమానంగా పోటీ పడాలని వాకాడు ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం వాకాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జమ్మ , అంగన్వాడి సిబ్బందితో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులు అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ముందస్తుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జమ్మ, ఏపీఓ విజయ, పాల్గొన్నారు. మండలంలోని అంగన్‌వాడి ఉద్యోగులకు ఆటలు పోటీలు పెట్టి అందులో రన్నింగ్ రేస్ రెండవ బహుమతి సులోచన, మూడవ బహుమతి గురవమ్మ, లెమన్ అండ్ స్పూన్ మొదటి,రెండవ బహుమతి శైలు, మూడో బహుమతి సుజాత, మ్యూజికల్ చైర్స్ మొదటి బహుమతి సులోచన, మూడవబహుమతి శైలు బహుమతులును ఎంపీడీవో శ్రీనివాసులు అందజేశారు.



## ఎంట్రప్రెన్యూర్షిప్‌పై అవగాహన సదస్సు

**కోట, మేజర్‌న్యూస్:** మండలం విద్యానగర్‌లోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈడి సెల్ నిజంగ ఆద్వార్యంలో ఎంట్రప్రెన్యూర్షిప్ అనగాహన సదస్సు అంశంపైన అతిధి ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ విశాఖపట్నం డి.అనిల్ కుమార్ ఇండస్ట్రియల్ ప్రమోషన్స్ ఆఫీసర్, డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ సెంటర్, తిరుపతి పాల్గొని విద్యార్థులకు ఎంట్రప్రైజెస్‌పై అవగాహన కల్పించారు. కుమార్ మాట్లాడుతూ ఎంటర్ప్రైజెస్‌కి కావాల్సిన అర్హతలు, గురించి వివరించి ప్రాజెట్ డాక్యుమెంట్‌ను ప్రాముఖ్యతను విద్యార్థులకు విలువైన సూచనలను తెలియజేశారు. డి.అనిల్ కుమార్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్, మైక్రీ, స్మాల్, నిలడియం సెక్టార్లలోని పరిశ్రమల స్థాపనకు కావాల్సిన వివిధ స్కీములను విద్యార్థిని, విద్యార్థులకు తెలియచేశారు. భారత్‌లో రాబోయే రోజులలో ఎంట్రప్రిన్యూర్ షిప్ ద్వారా ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబడాలని దానికి ప్రస్తుత విద్యార్థులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉపాధి పనులను పరిశీలించిన ఏపీడి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని సిడికంద్రిగ, కేశవ కుప్పం పంచాయతీలలో రైతుల పొలంలో జరుగుతున్న ఫాంపాండ్ పనులను నగరి క్లస్టర్ ఉపాధి హామీ ఏపీ డి.సునీల్ ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులందరూ వారి పొలాలలో ఉపాధిహామీ పథకంలో ఫారంపాండ్ పనులను ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. ఇందులో భాగంగా ఫారం పాండు చేసుకున్న రైతులకు 10కొబ్బరి చెట్లు, కూరగాయల కిట్ కూడా పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జాహ్నవి, ఉపాధి హామీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## నేడు మండల మీట్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచ్ ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికతో అందరూ హాజరుకై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దేవాలయ కమిటీల నియామకానికి చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** దేవాదాయశాఖ పరిధిలోని ఆలయ కమిటీల నియామకానికి చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ మంత్రిని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నా నేటికి ఆలయ కమిటీల నియామకంలో ప్రతి ష్టంభన నెలకొని ఉన్నట్లు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీల ఎంపికలో ఉన్న సమస్యలను పరిష్కరించి మార్గం సుగమమం చేస్తే పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులు పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం వేళ్లపాళెం గ్రామంలోని మట భీమేశ్వరస్వామి ఆలయ పునర్నిమాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంఎల్‌ఏ విజ్ఞప్తిపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి సుముఖత వ్యక్తం చేఇసనట్లు తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలసిన ఎంఎల్‌ఏ దళిత విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసిన ఎంఎల్‌ఏ ఇతర విద్యార్థులకు ఫీజులు రీయంబర్స్ చేయాలని విజ్ఞప్తి చేయగా త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఎంఎల్‌ఏ తెలిపారు.





## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### పలువురు మహిళలకు సన్మానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని సన్ రైస్ నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కోటాస్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని కోరారు. దేశంలో ప్రస్తుత రాష్ట్రపతి, ఆర్థిక శాఖ మంత్రి మహిళలు రాణిస్తూ దేశాన్ని ముందుకు నడుపుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పురాణాల నుండి కూడా స్త్రీలను గౌరవించే సంస్కృతి మనదని అందుకే భారతదేశంలో నదుల పేర్లు కూడా స్త్రీ మూర్తులతో పిలుస్తారన్నారు. ఆదిశంకర పాఠశాల ప్రిన్సిపల్ రూపవతి మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం నింపిన ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో మహిళలను సన్మా నించడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు బాలమణి, కళాశాల అధ్యాపకులు కీర్తన సునీత, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శివశంకర్ బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రణయ్, సూర్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఇ(ఐ) స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్వంలో ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) స్టూడెంట్ చాప్పర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ వి.విజయ కుమార్ రెడ్డి విచ్చేశారు. ముఖ్య అతిథిగా వెచ్చేసిన డైరెక్టర్ విద్యార్థినీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడతూ సభ్యత్వం పొందిన విద్యార్థులు వారి ఆధ్వర్వంలో నిర్వహించే వివిధ రకాల సదస్సులు, వర్కషాపులలో పాల్గొనుటకు చెల్లించే ప్రవేశ రుసుములో కొంత మేరకు సబ్సిడీ / రాయితీతో పాటుగా ఉచిత సబ్స్క్రిప్షన్ లభిస్తుందన్నారు.

కావున ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగయోగపరచుకోవాలని తెలియజేశారు. 50 మంది ఈ కార్యక్రమంలో భాగంగా ఐఈఈలో సభ్యత్వం తీసుకున్న విద్యార్థినీ విద్యార్శలకు డైరెక్టర్ చేతుల మీదుగా మెంబర్షిప్ సెరిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టుర్ డా౹౹ వి. విజయ కుమార్ రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపెతి డా౹౹ డి.శ్రీనివాస్, ఫ్యాకల్టీ అడ్వైజిర్ దిలీప్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## వైసీపీ పాలనలోనే మహిళలకు అధిక ప్రాధాన్యత

### నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించి అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వాకాడులోని నేదురుమల్లి నివాసంలో రామ్ కుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ముందస్తు మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వములో జగన్మోహన్ రెడ్డి మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. ప్రజల కోసం నిబంధనలతో ముందుకు వెళ్తు పాటుపడే వైఎస్ ఆర్సిపి పార్టీ ప్రభుత్వం తిరిగి 2027 సంవత్సరంలో జెమిలి ఎన్నికల్లో వైఎస్‌ఆర్ వైఎస్ ఆర్సిపి పార్టీ విజయం సాధిస్తుందని మరో సారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్నారు. ఈసారి ప్రజలతో పాటు, ప్రతి కార్యకర్తను కూడా చూసుకుంటామని భరోసా వైయస్ జగన్మోహన్ రెడ్డి నోటి ద్వారా వచ్చిందని, దానికి తప్పకుండా ఆచరిస్తారని, మాట ఇచ్చారంటే మాట తప్పని వారు అని అన్నారు. వైస్సార్సీపీ పార్టీ కోసం ఉత్తేజంగా ఉల్లాసంగా పార్టీ కార్యక్రమంలో సురుకుగా కార్యకర్తలు పని చేస్తున్నారన్నారు. ఆయన వెంట వాకాడు ఉపసర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగూర్ రెడ్డి,పెంచల్ రెడ్డి, రవి కుమార్, గూడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, నాయకులు తదితరులున్నారు.



**పత్రిక ప్రకటన**

25-2-25 మంగళవారం దినమున దామా నెల్లూరు గ్రామ పంచాయితీలో దేగవారి కండ్రిగ గ్రామ కాపురస్తుడు. పుట్టు గురవయ్య శెట్టి మరియు ఆయన కుమారుడు పుట్టు విజయరాఘవన అనువారు మద్రాసుకు వెళ్ళి తిరిగి వస్తుండగా సాయంత్రం 6:00గం౹౹లకు బస్‌లో వారి యొక్క హ్యాండ్ బ్యాగ్ మరిచిపోయినారు. ఆ యొక్క బ్యాగ్‌లోపల వారియొక్క రెడ్‌హిల్స్ పట్టణంలో వారికి వున్న ప్లాట్‌కి సంబంధించి డాక్యుమెంట్లు ఉన్నాయి. ఆ యొక్క డాక్యుమెంట్ నెంబరు. 5296 అను ఒరిజనల్స్ పోయినాయి. ఆ యొక్క బ్లాక్ కలర్ బ్యాగ్ ఎవరికి అయిన దొరికిన ఈ క్రింది సెల్ నెంబర్‌కు కాల్ చేసి తిరిగి ఇవ్వవలసినదిగా ప్రార్థన.

సెల్: 8143889979



## సుధీర్ వాస్తవాలు తెలుసుకొని మసులుకో : మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఓటేరు భూములకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు శుక్రవారం పత్రికా విలేకరులు సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతి ఓటేరు శ్రీకాళహస్తి రైతులు భూములు గురించి శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని చెవిరెడ్డి సంక నాకడం మానుకోవాలని తెలిపారు. ఓటేరులో భూములు కొనుగోలు చేసిన శ్రీ కాళహస్తి రైతులు స్థితిగతులు తెలుసుకొని వారికి న్యాయం చేయాల్సింది పోయి అబద్ధాలు చెబుతూ జీర్ణించుకోలేని మాటలు మాట్లాడడం సరికాదు అని తెలిపారు. ఇప్పటికైనా ఓటేరు భూములకు సంబంధించిన రైతులు సమస్యలు తెలుసుకొని తెలుగుదేశం పార్టీ పరువు ప్రతిష్టలు కాపాడాలని కోరారు. వైయస్సార్ పార్టీ నాయకులు చెప్పుడు మాటలు విని దిగజారి పోవడం కరెక్ట్ కాదని తెలిపారు. నీవు వాస్తవాలు తెలుసుకొని మసులు కోకపోతే ప్రతిరోజు బండారం మొత్తం బయట పెడతామని తెలిపారు. నీకు ఓట్లు వేసిన పాపానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలను నవ్వులు పాలు చేస్తున్నావు. నీ కుటుంబానికి మొదటి నుంచి మీ తాత దగ్గర నుండి మీ నాయన వరకు నేను చేదోడుగా ఉండి రాజకీయాలు చేసాము. నీకంటే మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వందరెట్లు బెటర్ అని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు ప్రతిరోజు మాట్లాడు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి వి నాయుడు అనుచరులు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముని రామయ్య. సత్ర వాడ ప్రవీణ్. గురు దశరథన్. కన్నయ్య నాయుడు. ప్రసాద్ నాయుడు. గోగినేని భాస్కర్ నాయుడు. కరుణాకర్ నాయుడు. కొనతనేరి సర్పంచ్ బాలాజీ. హరి నాయుడు. కిషోర్. రాజా నాయుడు. కయ్యూరి శివ. ఎస్సీ వీ నాయుడు అనుచరులు. తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టండి

**– పబ్లిక్ పరీక్షలనిర్వహణలో**
**సిట్టింగ్ స్క్వాడ్ చాలా కీలకం : ఆర్‌జెడి శామ్యూల్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా, భాధ్యతా యుతంగా పనిచేసి పరీక్షల నిర్వహణకు కృషి చేయాలని విద్యాశాఖ ఆర్ జె డి శామ్యూల్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశపు మందిరం నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు -2025 నిర్వహణ పై విద్యా శాఖ ఆర్‌జెడి, జిల్లా రెవెన్యూ అధికారి కే. మోహన్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి వరలక్ష్మి తో కలసి చీఫ్ సూపరెండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, సి -సెంటర్ కస్టోడియన్లలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ జె డి మాట్లాడుతూ.. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యులైన అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణపై కొంతమందికి అనుభవం ఉండవచ్చునని కొంతమంది మొదటిసారి చేస్తుంటారని అయినప్పటికీ ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని తెలుసుకొని ఎటువంటి తప్పిదాలకు అవకాశం లేకుండా పనిచేయాలన్నారు. పరీక్షల నిర్వహణ ను ప్రతి ఒక్కరూ ఛాలెంజ్ లాగా తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో ప్రతి అంశం ఎంతో ముఖ్యమైనదని, పరీక్షల నిర్వహణానంతరం స్ట్రాంగ్ రూమ్ లో జాగ్రత్తపరిచే వరకు అప్రమత్తంగా ఉండాలని కస్టోడియన్లకు తెలిపారు. రోజు వారి పరీక్షల ఆధారంగా క్వాసన్ పేపర్ లను తేది, సబ్జెక్టు కోడ్ కలిగిన లేబుల్ అంటించడం వల్ల గందరగోళం ఉండదని, స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచే విధానంపై జాగ్రత్త వహించాలని, పరీక్షల నిర్వహణ లో సిట్టింగ్ స్క్వాడ్ చాలా కీలకమని, పరీక్షలు ప్రారంభానికి ముందు రోజు స్టోరేజ్ పాయింట్ ను కస్టోడియన్స్ , ఇన్విజిలేటర్లతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఆరోజుకు సంబంధించిన క్వషన్ పేపర్ ని తీసుకుని, పరీక్ష కేంద్రానికి చేరుకుని బీరువాలలో భద్రపరచాలని,పరీక్షా సమయం నకు ముందుగా ఉ . 9:15 కు బీరువా నుంచి తిరిగి ఓపెన్ చేసి పరీక్ష నిర్వహించాలని పరీక్ష నిర్వహణలో సమయపాలన చాలా ముఖ్యమని కాబట్టి ప్రతి ఒక్కరూ సమయపాలన తో పనిచేసి ఈ పరీక్షల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. డి ఆర్ ఒ కె మోహన్ కుమార్ మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణ ప్రక్రియ అనేది సంవత్సరం మొత్తం విద్యాశాఖ అధికారులు, డీఈఓ ల కష్టానికి ఫలితం అని, పబ్లిక్ పరీక్ష నిర్వహించడం మనందరికీ ఒక కీలకమైన అంశం అని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు, పబ్లిక్ పరీక్షల బోర్డు ఇచ్చిన ఆదేశాలలో తూచా తప్పకుండా పాటించాలని, ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పాత్ర కీలకమన్నారు. విద్యార్థులకు అవసరాలైన త్రాగునీరు అందించేలా, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలనన్నారు., విద్యార్థులకు బుక్లెట్లలో, ఓఎంఆర్ షీట్ లలో ఎటువంటి సందేహాలు ఉన్న ఇన్విజిలెటర్లు వారి సందేహాన్ని తీర్చాలన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, సి -సెంటర్ కస్టోడియన్లలు, ఎంఈఓలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సృష్టికి మూలం మహిళ అంటూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కీర్తించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా వారికి



ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుభాకాంక్షలు తెలిపారు. ఏ సమాజం ప్రగతికైనా మహిళల అభ్యున్నతే కొలమానమని, సూపర్ సిక్స్ పథకం ద్వారా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహిళలకు సమాన హక్కు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. రాజకీయ పదవుల్లో కూడా సగభాగం ఇచ్చింది శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే అని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క కుటుంబం, మొత్తం సమాజం ఆడబిడ్డల పట్ల మరింత గౌరవం కనబర్చేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.

## కాణిపాకం ఆలయ ప్రధాన అర్చకులు ఎన్ సోమ శేఖర్‌కు ఎపి హైకోర్టు ఊరట

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న ఎన్. సోమశేఖర్ గురుకుల్ తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఉద్యోగం పొంది, పదోన్నతి పొందారని స్థానిక న్యాయ వాది ఫిర్యాదు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాలు మేరకు 2024 అక్టోబర్ 28 వతేది సోమవారం అప్పటి ఆలయ ఈవో గురుప్రసాద్ సస్పెన్షన్ చేసి ఆస్థానంలో ఉప ప్రధాన అర్చకులైన ఎన్. గణేష్ గురుకుల్‌ను ఇన్ చార్జి ప్రధాన ఆర్చకులుగా నియమించిన సంగతి విదితమే. దీంతో విధులు నుంచి సస్పెన్షన్ అయిన ఆలయ ప్రధాన అర్చకులు ఎన్. సోమశేఖర్ 2025 ఫిబ్రవరి 7వ తేది శుక్రవారం సస్పెన్షన్ ఉత్తర్వుల ను సస్పెన్షన్ చేసి ప్రధాన అర్చకులుగా కొనసాగించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి డబ్ల్యు పి నెంబరు:3687/2025 దాఖలుచేసినారు. ప్రధాన అర్చకులుతో పాటు ఫిర్యాదుదారుడు పిటిషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తరపున సుదీర్ఘ వాదనలు విన్న అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తీర్పు రిజర్వు చేసి 2025 మార్చి 7 వతేది శుక్రవారం ప్రధాన అర్చకులు ఎన్.





సోమశేఖర్ కు అనుకూలంగా ఊరట కల్పించి ప్రధాన అర్చకులు ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తరువాత ఫిర్యాదు దారుని సమక్షంలో పూర్తి విచారణ జరిపి విచారణ నివేదిక ఆధారంగా క్రమశిక్షణ చర్యలు చట్టం ప్రకారం ముగించాలని కాణిపాకం ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. పెంచల కిషోర్‌కు స్పష్ట మైన ఆదేశాలు జారీ చేసింది.

## దగ్గుపాటి పురందరేశ్వరికి ఘన స్వాగతం

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరుకి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కి జిల్లా టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా చైర్మన్ కటారి హేమలత, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. చిత్తూరు నగరం లో నిర్వహించనున్న, బిజెపి కార్యవర్గ సమావేశానికి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లా కేంద్రం చిత్తూరు నగరానికి విచ్చేసిన పురందరేశ్వరికి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. టీడీపీ రాష్ట్ర మొదలియార్ సాధికార కమిటీ అధ్యక్షులు సిఎంటి త్యాగరాజన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్,చిత్తూరు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సలహాదారుడు విజయకుమార్, పూతలపట్టు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ దేవరాజ్ తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పైప్‌లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

**:కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఎండి. పుత్తూర్ నుండి మంగళం వరకు టి టి డి నిధులతో వేసే పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, నీటి కొరత లేకుండా చూడాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాయింట్



కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి టిటిడి పైప్ లైన్ పనుల పై జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేస్తూ భవిష్యత్‌లో టిటిడి సంస్థలకు మరియు మున్సిపల్ కార్పోరేషన్ కు మంచి నీటి సరఫరా కొరత లేకుండా చూడాలన్నారు. పైప్‌లైన్ పనులను మున్సిపల్ కమిషనర్, ఏపీఐఐసి అధికారులు సమన్వయం చేసుకొని టిటిడి నిధులతో వేసే పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. టిటిడి పైప్‌లైన్ సంబంధించిన మ్యాప్ లను పరిశీలించి, నీటి సమస్యల పరిష్కారానికి సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ రాంబాబు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, ఈ ఈ తులసి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక -గ్రావెల్ అక్రమార్కులుపై ఉక్కు పాదం : ఆర్డీఓ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా జరుగుతుందని పత్రికలలో, చానల్స్ లో వస్తున్న వార్త లకుస్పందించిన ఆర్డీఓ రామ్ మోహన్ చంద్రగిరి తహసిల్దార్ కార్యాలయంనుసందర్శించి అధికారులు మరియు వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ చంద్రగిరిలో పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక, గ్రావెల్ తరలిస్తుంటే తక్షణమే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. చంద్రగిరిలో ఇకపై పర్మిషన్ లేకుండా ఇసుక , గ్రావెల్ అక్రమంగా తరలించకుండా ఉండేందుకు డైలీ టాక్స్ స్పోర్ట్స్ టీమ్‌ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణాలకు ఇసుకకావలసినవారు యంత్రాలతో కాకుండా సొంతంగాఇసుక తోలుకోవచ్చు మన్నారు. అదేవిధంగా ప్రభుత్వభూములు ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాలని అధికారులకు వీఆర్వోలకుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు దివాకర్, మహేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు, రేపు పురసేవ కౌంటర్లు పనిచేస్తాయి

## - కమిషనర్ పి నరసింహ ప్రసాద్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక పరిధిలో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నుల వసూలు కోసం నగరపాలక కార్యాలయంలో సెలవు రోజుల్లోనూ కౌంటర్లు పనిచేస్తాయని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తెలిపారు. సెలవు రోజులైన నేడు, రేపు నగరపాలక కార్యాలయంలోని పురసేవ కౌంటర్లు తెరిచే ఉంటాయన్నారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆస్తి, నీటి, ఖాళీ జాగా పన్నులు చెల్లించడానికి వీలుగా అదనపు కౌంటర్లను ఏర్పాటు చేసి, అధికారులను నియమించినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా నగర ప్రజలు తమ ఆస్తి, నీటి, ఖాళీ జాగా పన్నులను చెల్లించి నగరపాలక పూర్వ అభివృద్ధికి సహాయపడాలని కోరారు.

# మరమ్మతు పనులు నాణ్యతతో చేపట్టాలి : తిరుపతి కలెక్టర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులకు సంబందించిన పనులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వసతి గృహాల మరమ్మతులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు నిర్దేశించిన గడువులోపు పంపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు సంబంధించి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాల అబివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని, కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన అన్ని మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలనీ శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు. మరమ్మతుల పనులను పురోగతిని, నాణ్యతను ఎప్పటికీ అప్పుడు సరిచూసుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యు ఐడీసీ బాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్య నారాయణ, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త గీత, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇంకా ఎన్నాళ్లు ఈ వేధింపులు?

## -యాజమాన్యం మనసు మారదా?
## -ఏపీఈసీఈఏ(3045) సూటి ప్రశ్న



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పని చేస్తున్నటువంటి కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులకు యాజమాన్యం నుంచి ఇంకా ఎన్నాళ్లు ఈ వేధింపులు అని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఈసి ఈఏ జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ విద్యుత్ యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..ఎస్పీడీసీఎల్ ప్రజల పని చేస్తున్నటువంటి విద్యుత్ కార్మికులు రోజురోజుకీ వేధింపులకు గురవుతున్నారని వాపోయారు.ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందిస్తున్నా.. వారికి వచ్చే జీతాల్లో కోతలు దించడం బాధాకరమన్నారు. సబ్ స్టేషన్ పరిధిలో ఇన్సూరెన్స్ ఉన్న ప్రాంతాల్లో మాత్రమే పనిచేయాలని కార్మిక సంఘాలన్నీ కోరుతున్నారు. విద్యుత్ కార్మికులు మాత్రం కాకుల్లాగా మాడి మసైపోతున్నారని, తద్వారా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఉన్నతాధికారులు మాత్రం ఎక్కడికక్కడ కార్మికులలో భయం కలిగిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. అతి తక్కువ వేతనాలతో గత మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నటువంటి కార్మికులపై వివక్ష తగదు అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పుంగనూరు, చిత్తూరులలో జీతాలలో కోటలో విధించడం బాధాకరమన్నారు. సబ్ స్టేషన్లలో విధి నిర్వహణ పూర్తయిన తరువాత డిపార్ట్మెంట్ ఇన్సూరెన్స్ లేని ప్రదేశాల్లో పని చేయకపోతే..సీఎం సభకు రాలేదని కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు ఇవ్వడం కుదరదని చెప్పడం ఏ మేరకు సబబు అని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులు కేవలం సబ్ స్టేషన్‌లో మాత్రమే విధులు నిర్వహించాలి.అదేవిధంగా వారు చేస్తున్నారు. దీనిని పక్కనపెట్టి సీఎం కార్యక్రమానికి రాలేదని ప్రజా ప్రతినిధులు కార్మికులను భయపెట్టడం సరికాదన్నారు.ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందంగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి ఉండడం కడునోచనీయమన్నారు.దీనికి తోడు అధికారుల వేధింపులు తాళలేక కార్మికులు చెట్లను నరకడం,విద్యుత్ బిల్లుల కలెక్షన్ చేయడం, బ్రేక్ డౌన్ వర్క్ ఇలా అన్ని చేసినా అధికారుల వేధింపులు భరించలేక కార్మికులు సతమతమవుతున్నారని వాపోయారు.ఇన్ని చేసున్నా.. ఆ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే మాత్రం ఏ మాత్రం పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంస్థలో ఉద్యోగ నియామకాలు జరపకుండా,సబ్ స్టేషన్‌లో ఉండే కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ,జీతాలలో కోత విధించడానికి తమ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని సుధాకర్ స్పష్టం చేశారు.

## టీటీడీ దేవస్థానం అన్నదాన సేవకు

# కూరగాయలు వితరణ

## - కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ప్రముఖ ధార్మిక సంస్థ తిరుమల లో నిత్య కైంకర్యమైన అన్నదాన సేవా కార్యక్రమానికి మండల జిల్లా పరిషత్ సభ్యులు ఎస్ శ్రీనివాసులు సహచర బృందం శుక్రవారం సుమారు 9 టన్నుల కూరగాయలు, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవాలయానికి 2 టన్నుల కూరగాయలు వితరణగా అందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో జడ్పీటిసి ఎస్ శ్రీనివాసులు మీడియా తో మాట్లాడుతూ శ్రీ వెంగమాంబ వెంకటేశ్వర స్వామి అన్నదాన సేవా కార్యక్రమానికి అందిస్తున్న ఈ కూరగాయల వితరణ ద్వారా ఆ శ్రీనివాసుడి కరుణా కటాక్షాలు రాష్ట్ర ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శ్రీ వెంగమాంబ వెంకటేశ్వర స్వామి సేవకులుగా ప్రతిసారి తాము తమ మిత్ర బృందమైన గిరిధర్ సాయి, తరుణ్, సుధాకర్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, బాబు రెడ్డి, కే శ్రీనివాసులు, రాజశేఖర్, రమేష్ రెడ్డి వారి మిత్ర బృందం ల సహాయ సహకారాలతో ఈ దైవ కార్యక్రమానికి పూనుకుంటున్నట్లు తెలిపారు.ఆ దేవదేవుని అనుగ్రహం తో మున్ముందు తాము శ్రీవారికి మరింత సేవ చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుత మాట్లాడుతూ వెంగమాంబ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కావడానికి జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులు వారి మిత్రబృందం చేస్తున్న ఈ సేవను ఆ శ్రీనివాసుడు ఆశీర్వదించి వారందరికీ మరింత శక్తి సామర్థ్యాలు అందజేయాలని ఆకాంక్షించారు. కుప్పం నియోజకవర్గంలో శాంతిపురం మండలం నుంచి జెడ్పిటిసి శ్రీనివాసులు నేతృత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కూరగాయలు పంపించడం ద్వారా మండల ప్రజలు ఎంతో పుణ్యం చేసుకున్నారని ఈ క్రతువులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు టీటీడీ కూరగాయల వాహనానికి పూజ చేసి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న సేవకులందరికి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



# కాణిపాకం గణనాధుని హుండీ ఆదాయం లెక్కింపు

## - స్వామివారికి రూ:1,40,88,806 ఆదాయం

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలోశుక్రవారం ఉదయం లెక్కించగా 1,40,88,806 రూపాయలు ఆదాయం వచ్చినట్లుఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. అందులో బంగారు 115 గ్రాములు, వెండి ,2 కిలో ల 510 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 10,041 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 46,285 వేల రూపాయలు, యు ఎస్ ఏ 506 డాలర్లు, యు ఎ ఇ 35 దీరామ్స్, ఇంగ్లాండ్ 15 పౌండ్స్, కెనడా 100, డాలర్లు, ఆస్ట్రేలియా 100 డాలర్స్, మలిషియా 34 రింగిట్స్ వంటి ఆదాయం24 రోజులకు వచ్చినట్లు ఈవో కె పెంచల కిషోర్ వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరి మాధవ రెడ్డి,పర్యవేక్షకులు, సిఎఫ్ ఓ నాగేశ్వర్ రావు, ,కోదండపాణి, శ్రీధర్ బాబు, హుండీ ఇన్‌స్పెక్టర్,సుబ్రమణ్యం నాయుడు, సేవకులు, హోంగార్డులు, ఆలయ సిబ్బంది తోపాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నారని ఆలయ ఈవోకె.పెంచల కిషోర్ పేర్కొన్నారు.



### కాణిపాకం వరసిద్ధునికి రూ.5,01,000 విరాళం

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి గోసంరక్షణ ట్రస్టుకి బెంగళూరుకు చెందిన మురళీ కృష్ణ మహేశ్వరిలు 5,01,000 రూపాయలు చెక్కు రూపంలో ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ చేతులు మీదకు విరాళంగా అందజేశారు. ఈ విరాళ ధాతకు ఆలయ సంప్రదాయ ప్రకారం.స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# దుకాణాల అద్దె వెంటనే చెల్లించండి

## - మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఈనెల ఆఖరులోపు మున్సిపాలిటీ దుకాణ సముదాయాలకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా దుకాణ దారులకు సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో దుకాణాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలఖరులోపు మున్సిపల్ దుకాణ దారులంతా అద్దెలు పూర్తిగా చెల్లించాలన్నారు. అద్దెలు చెల్లించని వారి దుకాణాలు రద్దు చేయూటకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. ఏప్రిల్ నెల నుంచి మున్సిపల్ దుకాణాలను ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగిందని 10వ తేదీలోపు అద్దెలు చెల్లించకుంటే అద్దె రుసుముకు వడ్డీ విధించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. దీనిని గుర్తించి దుకాణ దారులు సకాలంలో అద్దెలు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఎస్పీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ ఉన్న రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రనాలను నగిరి డిఎస్పి సయ్యద్ అజీజ్ శుక్రవారం పరిశీలించారు. అదేవిదంగా కార్వేటినగరం ఆసుపత్రిని సందర్శించి కార్వేటినగరం పోలీస్ స్టేషన్ లో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసు లోని సాక్షులను విచారించడమైనది. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం సిఐ హనుమంతప్ప, ఎస్ఐ రాజ కుమార్, చీఫ్ స్వరూప డిపార్ట్మెంట్ అధికారి బ్రహ్మానందం, కార్వేటినగరం సిబ్బంది పాల్గొనారు.

## తుమ్మవాని గుంటలో ఉపాధ్యాయునులకు సన్మానం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ శివ జ్యోతి నగర్ 45వ డివిజన్ తుమ్మ వాని గుంట నందు గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తమ్మవాని గుంట మున్సిపాలిటీ స్కూల్ నందున మహిళా ఉపాధ్యాయులను, మహిళా వర్కర్లను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం స్కూల్ కమిటీ చైర్మన్ కదిరి రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుజాత మేడం రఘునాథ్, కొత్తపల్లి మునిరత్నం, శంకరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకమాత గంగమ్మకు రాహుకాలభిషేకం



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** లోకమాత శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. లోక పరిరక్షణ కుటుంబ సంరక్షణకు రాహుకాల సమయంలో అమ్మవారిని అభిషేకించడం ఆనవాయితీగా వస్తోంది ఉదయాన్నే వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అమ్మవారిని వివిధ జలాలతో అభిషేకించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది సేవలందించారు.

## పది విద్యార్థులకు పరీక్ష పట్ల అవగాహన



**పాకాల, మేజర్‌న్యూస్:** పది చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు ఆ దిశలో విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించాలని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని ఓబుల శెట్టి వారి పల్లి ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులతో చర్చించినారు. బాగా చదివి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు తెలిపారు. ప్రతి విద్యార్థికి 10 వ తరగతి పరీక్ష యొక్క ఫలితాలు ఉన్నత విద్యకు దోహదపడుతుందని తెలియ చేశారు. తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా నిలబెట్టాలని పేర్కొన్నారు. పరీక్షల్లో వచ్చే ముఖ్యమైన ప్రశ్నలను విద్యార్థులకు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు వెదురుకుప్పం ఎంపీడీవో అమర్నాథ్ తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ కమ్మరెడ్డి, ఆర్యవైశ్య క్షత్రియ, బ్రాహ్మణ కాపు, ఈ బీసీ లకు టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వయస్సు గల మహిళలు అర్హులని, ఏపీ ఓబి ఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ పోరా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## మొగిలిశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం లెక్కింపు

**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానము నందు హుండీలు లెక్కింపు ద్వారా 40 రోజులకు గాను ఆదాయం రూ 3,82,541.00 వచ్చినది అన్నదానం హుండీ లెక్కింపు ద్వారా ఆదాయం రూ 60,298.00 వచ్చినది హుండీలు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నవారు దేవాదాయశాఖ తనిఖీదారు యస్. సుమన్ ప్రియా, విజయకుమార్ వంశపారంపర్యం ధర్మకర్త, ఎ.మునిరాజ కార్యనిర్వహణాధికారి, మంజునాథ్, ధనుంజయ నాయుడు, ప్రసాద్,కమల్ నాథ్ రెడ్డి, శివ, జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.



## రైతు సేవా సిబ్బందికి, రైతులకు స్కిల్ అప్ చిత్తూర్ డిజిటల్ ట్రైనింగ్

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కనమనపల్లిలో రైతు సేవ కేంద్రంలో సిబ్బందికి, రైతులకు స్కిల్ అప్ డిజిటల్ ట్రైనింగ్ లో భాగంగా శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయి అధికారులు ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యంగా రైతులకు సిబ్బందికి, వాతావరణ సమాచారం గురించి అవగాహన కల్పించడం తద్వారా వాతావరణ సమాచారంకి అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టడం, వివిధ మార్కెట్లలో వివిధ పంటలలో ధరల పోలిక గురించి తెలుసుకుని మంచి మార్కెట్ ఉన్న మార్కెట్లలో ఏ సమయంలో అయితే ఎక్కువ ధర ఉంటుంది ఆ సమయంలో అమ్ముకునే విధంగా, తెలియచేసి, డిజిటల్ చెల్లింపులు ఏ విధంగా చేసుకోవాలి దాని యొక్క ఉపయోగాలు, దాన్ని సరిగా వాడకపోతే జరిగే నష్టాలు గురించి తెలిపి, అలాగే రైతులందరూ తోటి రైతులతో వాట్సాప్ గ్రూప్ ఎలా నిర్వహణ చేయాలి అలా చేయడం ద్వారా అవసరమైన సమాచారాన్ని రైతులందరికీ తక్కువ సమయంలో తెలియజేయవచ్చు అని, అదేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలు అర్హతలు ఏంటి ఎవరు బెనిఫిట్ పొందగలరు ఏ సమయంలో బెనిఫిట్ పొందుతారు మరియు వ్యవసాయ అనుబంధ శాఖల పథకాల గురించి తెలుసుకోవచ్చని, అలాగే గూగుల్, యూట్యూబ్ లలో రైతులకు అవసరమైన వివిధ వ్యవసాయ, అనుబంధ రంగాలలో ఉండే నూతన సాంకేతిక యాజమాన్య పద్ధతులు, వివిధ రకాల పథకాల గురించి సులభంగా తెలుసుకోవచ్చు అక్కడ టైప్ చేయలేకపోతే మైక్ ఆప్షన్ ఉపయోగించి మనం నోటి ద్వారా చదవడం ద్వారా కూడా మనం మనకు కావాల్సిన సమాచారాన్ని యూట్యూబ్లో గానీ గూగుల్ లో కానీ తెలుసుకునేసి వివిధ రకాల




యాప్లు అయినా అగ్రి సెంట్రల్,ప్లాంటిక్స్, నేషనల్ పెస్ట్ సర్వైలెన్ సిస్టం, ద్వారా ఏ పంటలు ఎప్పుడూ ఎలా ఏ విధంగా విత్తనం వేసినప్పటి నుంచి పంట కోత కోసే వరకు అధిక దిగుబడిన ఇచ్చేటటువంటి నూతన యాజమైన పద్ధతులు తెలుసుకోవచ్చని, మార్కెటింగ్ వివరాలు కూడా పూర్తిగా తెలుసుకోవచ్చని, రైతులకు అవసరం అయినా సమాచారాన్ని ఇచ్చే యూట్యూబ్ చానెల్స్ అయినటువంటి పాడిపంటలు, రైతు నేస్తం,అన్నదాత, రైతు బడి, వంటి ఛానల్ ద్వారా వాళ్లకు అవసరమైన సమాచారం వ్యవసాయ, అనుబంధ శాఖల కి సంబంధించి తెలుసుకోవచ్చని తెలిపారు. ఇక్కడ శిక్షణ నేర్చుకున్న రైతులు, సిబ్బంది వాళ్ల గ్రామాలలో ఉన్నటువంటి రైతులకు కూడా తెలియజేసి తద్వారా వాళ్లు మిగతా రైతులకి కూడా శిక్షణ ఇవ్వాలని , ఇలా చేయడం ద్వారా అందరూ రైతులు కూడా వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో ఉండేటటువంటి పథకాలు, నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చేటటువంటి నూతన యజమాన్య పద్ధతులు మరియు సాంకేతికతను అందుపుచ్చుకునేసి అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ యామిని, రైతులు,సిబ్బందికి పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ కార్యాలయంలో శనివారం ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలపై చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయంలో ఉదయం 10గం - 11గం మధ్య వినతులు సమర్పించవచ్చని తెలిపారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు వినతులు స్వీకరిస్తారు.



## రాగానే పల్లి రోడ్డు దగ్గర అగ్నిప్రమాదం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాగానే పల్లి రోడ్డు దండుపాలెం దగ్గర శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగిందని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు ఆయన మాట్లాడుతూ ఉదయం 10.20 నిమి షాల ప్రాంతంలోఅగ్ని ప్రమాద జరుగుతున్నదిని తెలియడంతో వెంటనే సిబ్బందితో ప్రమాద స్థలమునకు చేరుకుని మంటలను అదుపు చేశామ న్నారు. ఈ ప్రమాదంలో వై. రెడ్డి భాస్కర్ గుప్తా తండ్రి వైవి రత్నం శెట్టి చెందిన నీలగిరి తోట అగ్ని ప్రమాదానికి గుర్హైందని వారు తెలిపారు ఈ అగ్నిప్రమాదం వల్ల సుమారుగా 30000 రూపాయలు నష్టం వాటిల్లి ఉండవచ్చు అన్నారు ఈ ప్రమాదం ఎవరో తాగుబోతులు సిగరెట్ తాగి మంట అర్పకుండా వేయడం వల్ల జరిగి ఉండవచ్చని అన్నారు. మంటలు ఆర్పడంలో పాల్గొన్న ఫైర్ సిబ్బంది కే.సురేష్ బాబు, ఈ. సుబ్రహ్మణ్యం, బి. వినోద్ కుమార్ కే. మోహన్ బాబు పాల్గొన్నారు.



## లోకమాత గంగమ్మకు రాహుకాలభిషేకం

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** లోకమాత శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు లోక పరిరక్షణ కుటుంబ సంరక్షణకు రాహుకాల సమయంలో అమ్మవారిని అభిషేకించడం ఆనవాయితీగా వస్తోంది ఉదయాన్నే వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అమ్మవారిని వివిధ జలాలతో అభిషేకించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది సేవలందించారు.

## చీర్ల కిరణ్ జన్మదిన వేడుకలు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తి.తి.దే ఉద్యోగుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ, నాయకులుగా అందరీ అభిమానం పొందుతూ ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ, ఎందరినో నాయకులుగా ప్రోత్సహిస్తూ, సమస్య ఉన్న వారికి చిరునామాగా మారి,సంస్థనే తన కుటుంభంగా భావించి అందరికీ అందుబాటులో ఉండే యువ నాయకులు చీర్ల కిరణ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారి నివాసం వద్ద ఉద్యోగులు టపాకాయలు పేల్చి,గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేసిన ఉద్యోగులుకు తి.తి.దే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.



## టీడీపీ రాష్ట్ర కార్యదర్శిని పరామర్శించిన వినుత కోటా



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైరల్ జ్వరం కారణంగా తిరుపతి రష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దశరధాచారిని శుక్రవారం తిరుపతి రష్ హాస్పిటల్‌లో నియోజక వర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా పరామర్శించారు. ఆరోగ్యంగా ఇంటికి రావాలని కోరారు.

## ఈశ్వర్ రెడ్డి మృతికి భూమన, చెవిరెడ్డి కుటుంబీకుల నివాళులు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలం నెన్నూరు గ్రామానికి చెం దిన రాఘవరెడ్డి కోళ్ల ఫామ్స్ అధినేత ఈశ్వర్ రెడ్డి శుక్రవారం తెల్లవారు జామున ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబీకుల సమాచారం మేరకు తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డితో పాటు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఆ గ్రామానికి చేరుకుని ఈశ్వర్ రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈశ్వర్ రెడ్డి మరణంతో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి జనం పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆ గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

# మహిళల భాగస్వామ్యంతో సమాజంలో సంపదను సృష్టించవచ్చు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

మహిళల భాగస్వామ్యంతో సమాజంలో సంపదను సృష్టించవచ్చుని, జ్ఞాన సంపదకు మించిన సంపద లేదని టీటీడీ అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఈవో మాట్లాడుతూ, భారతీయ నాగరికత మొదలైనప్పటి నుండి మహిళలకే పెద్దపీట వేశారని, సృష్టికి మూలం స్త్రీ అని, కుటుంబాన్ని ముందుండి నడపగల శక్తి మాతృమూర్తి సొంతమని పేర్కొన్నారు. భారతీయ సమాజం మొదట్లో మాతృస్వామిక వ్యవస్థగా ఉండేదని, క్రమంగా పితృస్వామిక వ్యవస్థగా మారిందని చెప్పారు. వర్తమాన సమాజంలో మహిళలు ఆయా రంగాల్లో ఎంతో ప్రావీణ్యం సంపాదించి ముందుకు వెళుతున్నారని తెలియజేశారు. పురుషాధిక్య సమాజంలో ఉన్న మహిళలు జ్ఞానానికి మరింత పదును పెట్టాలని, జ్ఞానం మనిషిని తారాస్థాయికి తీసుకెళుతుందని, ఇందుకోసం పాఠ్యపుస్తకాలతో పాటు ప్రపంచ జ్ఞానాన్ని అందించే ఇతర పుస్తకాలను అధ్యయనం చేయాలన్నారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. టీటీడీ ఉద్యోగినులు తమ ఇంటిని చక్కబెట్టుకున్న విధంగానే, సంస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేయడానికి కృషి చేయాలని కోరారు. మహిళలు ఉన్నత హెూదాలలో వుంటే అవినీతిని కట్టడి చేయవచ్చుని తెలిపారు. టీటీడీ బోర్డు సభ్యులు రంగశ్రీ మాట్లాడుతూ, సనాతన ధర్మంలో మహిళకు పూజనీయమైన స్థానం ఉందని, స్త్రీని దేవతగా పూజించడం ఇక్కడ మాత్రమే ఉందన్నారు. మహిళలు విద్యావంతులైతే



ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. మహిళలు జ్ఞానాన్ని అలవరచుకుని స్త్రీ పురుష సమానత్వాన్ని చాటాలన్నారు. సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించగలరన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు జానకీ దేవి మాట్లాడుతూ, మహిళలు రాజ్యపాలనతో పాటు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని తెలియజేశారు. పురుషులు బుద్ధితో ఆలోచిస్తే, మహిళలు హృదయంతో ఆలోచించి పాలన సాగిస్తారని చెప్పారు. మహిళ విజయం వెనుక కుటుంబం ప్రోత్సాహం తప్పక ఉంటుందన్నారు. అంతరిక్ష యానం నుంచి యుద్ధరంగం వరకు అన్నింటా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని మాట్లాడారు. ప్రముఖ వైద్యులు డా.రేఖ మాట్లాడుతూ, ఎవరి జీవితానికి వారే కర్త, కర్మ, క్రియలని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలు ఇతరులపై ఆధారపడకుండా తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు మానసికంగా శారీరకంగా, ధృఢంగా ఉంటేనే సంపూర్ణంగా శక్తివంతురాలు అవుతుందన్నారు. శారీరక శ్రమ లేకుంటే చిన్న వయస్సులోనే డయాబెటిస్, బిపి, కొలెస్ట్రల్, థైరయిడ్ సమస్యలు వస్తున్నాయని, కావున ప్రతి ఒక్కరు వ్యాయామం తప్పని సరిగా చేయాలని సూచించారు.

ప్రముఖ వక్త రాజేశ్వరి మాట్లాడుతూ మనకు మొదటి దైవం తల్లి అని, హైందవ సనాతన సంస్కృతిలో మహిళకు విశేషమైన స్థానం ఉందని చెప్పారు. టీటీడీ కళాశాలల అధ్యాపకులు మరింత శ్రద్ధతో పనిచేసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్, ల్యాబ్‌టాప్ తగ్గించి, పుస్తకాలు చక్కగా చదువుకొని టీటీడీకి మంచి పేరు తీసుకురావాలని, జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. హైదరాబాద్ సిఎస్‌బి ఐఏఎస్ అకాడమి డైరెక్టర్ బాలాలత మాట్లాడుతూ వివిధ రంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకున్న మహిళలతో ఉపన్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు స్ఫూర్తి పొంది మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. మహిళలను గౌరవించుకోవడానికి మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అర్జున్ అవార్డు గ్రహిత జీవనజీ దీప్తి మాట్లాడుతూ ఆకాశంలో సగంగా మహిళలను భావిస్తారన్నారు. ఆశయం బలంగా ఉంటే ఏ రంగంలోనైనా రాణించ వచ్చన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల పట్ల జరుగుతున్న వివక్షను రూపుమాపేందుకు చైతన్యవంతులు కావాలన్నారు. అమ్మ నిశ్శబ్దమైన శ్రమ అని, అమ్మ కళ్లతోనే ప్రపంచాన్ని చూస్తామన్నారు. ఉన్నతమైన భారతీయ సంస్కృతిని విదేశీయులు సైతం పాటించేందుకు ఉత్సాహం చూపుతున్నారని వివరించారు.

**అతిథులకు సన్మానం...** అతిథులుగా విచ్చేసిన ఎస్వీ సంగీత నృత్య కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఇంద్రాణి, హైదరాబాద్ సిఎస్‌బి ఐఏఎస్ అకాడమి డైరెక్టర్ బాలాలత, అర్జున్ అవార్డు గ్రహిత జీవనజీ దీప్తిలను అదనపు ఈవో జ్ఞాపిక, శాలువతో సన్మానించి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు.

**పద్మావతి అవార్డులు...** టీటీడీలోని వివిధ విభాగాల్లో విశేష సేవలు అందిస్తున్న 12మంది మహిళా ఉద్యోగులకు పద్మావతి అవార్డులు ప్రదానం చేశారు. వీరిని శాలువతో సన్మానించి 5 గ్రాముల వెండి డాలర్, శ్రీపద్మావతి అమ్మవారి జ్ఞాపిక అందించారు. అదేవిధంగా, ఏడాది కాలంలో ఉద్యోగ విరమణ చేయనున్న 63మంది మహిళా ఉద్యోగులను శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమంలో ముందుగా ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల బృందం ప్రదర్శించిన భరతనాట్యం, వీణా వాయిద్య కచేరి ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం మహిళా ఉద్యోగులకు నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్, క్విజ్, గాత్ర సంగీత పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఆ తర్వాత టీటీడీ మహిళా ఉద్యోగులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను చక్కగా నిర్వహించారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకురాలు డా. కృష్ణవేణి, టిటిడి పీఆర్‌ఓ(ఎఫ్ఏసి) కుమారి పి.నీలిమ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌వో వరప్రసాద్, సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో ఆనందరాజు, బోర్డు సెల్ డెప్యూటీ ఈవో ప్రశాంతి, పలువురు మహిళా డెప్యూటీ ఈఓలు, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మా గ్రూపులు.. మా రాజకీయాలు..
# మీమే మోనార్కులం..

(మొదటిపేజీ తరువాయి)

వారికి కంచాల్లో అన్న నానుడితో ఇతగాడు ఇతనికి సహకరించేవారు ఎలాంటి తప్పు చేసినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో పాటు అవసరమైతే వారు చేసిన అవినీతికి అవార్డులు కూడా ఇప్పించే స్థాయిలో విధులు నిర్వహిస్తున్నాడు అంటే ఇతని రాజకీయం ఇదే జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఏ మేరకు కొనసాగుతుందో అందరికీ అర్థం కాక మానదు. జిల్లాస్థాయి ప్రోగ్రాం ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇతగాడు ఎలాగైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా జిల్లాకు రావాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు ప్రయత్నం చేశాడని కూడా తెలుస్తోంది. క్షయ, కుష్టు నిర్మూలన తదితర రోగాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా నిర్మూలనతోపాటు ఆ వ్యాధులను గుర్తించడం కోసం ఉన్న ఈ శాఖ లో గతంలో ఉన్న అధికారి రాష్ట్రస్థాయిలో కుష్టు, క్షయ నిర్మూలన వంటి కార్యక్రమాలలో చిత్తూరు జిల్లా మొదటి వరుసలో ఉండగా ప్రస్తుతం ఆ స్థాయి చివరి స్థాయిలోకి వెళ్లిపోవడం బట్టి చూస్తే ఇతనికి కేటాయించిన శాఖలో ఇతగాడు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు అర్థమవుతుంది. అలాగే జిల్లాలో కాంట్రాక్టు పద్ధతి ద్వారా ఎంపిక చేసే ఎన్ హెచ్ ఎం, స్టాఫ్ నర్స్, ఇతర పోస్టులు ఏది పడిన ఇంకా ఇతనికి ఆదాయానికి అడ్డు అదుపు లేకుండా ఇప్పటి మబ్బుడిగా దోచేసుకుంటాడు అనడంలో ఎలాంటి సందేహము లేదు అని తెలుస్తోంది. ఆ పోస్టులకు ఓ రేటును నిర్ణయించి మూడు లక్షల నుంచి ఆరు లక్షల రూపాయల వరకు వసూలు చేసుకుని గత ప్రభుత్వ హయాంలో విధులు నిర్వహించిన జిల్లా స్థాయి ఉన్నతాధికారి అండతో రెండు ప్లాట్లను కూడా సంపాదించారని తెలియ వచ్చింది. అలాగే ప్రభుత్వ విధుల్లో చేరి విశిష్ట సేవా అవార్డులను ఎంపిక చేయడంలో కూడా ఇతగాడు తనకు అనుకూలంగా ఉన్నవారికి సిఫార్సు చేసేవాడని అందులో ఉన్న ఏ నిబంధనలు పాటించేవాడు కాదని కూడా తెలుస్తోంది ఉదాహరణకు గత ఏడాది విధుల్లో చేరిన ఇదే శాఖకు చెందిన ఓ క్రింది స్థాయి ఉద్యోగికి ఉద్యోగంలో చేరి సంవత్సరం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అవార్డులు ఇప్పించడం ఇతనికే చెల్లుతుంది. అవన్నీ గతంలో అయితే ప్రస్తుతం అంటే గత వారం రోజుల ముందు కూడా ఎన్‌ఎంహెచ్ స్థాయిలో ఉండే క్లస్టర్ ప్రోగ్రాం ఇంచార్జ్ లాంటి ఉద్యోగానికి నాలుగు లక్షల రూపాయలను వసూలు చేశాడని కూడా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నిజానికి ఈ పోస్టింగ్ గత ప్రభుత్వ హయాంలో సుమారు సంవత్సర ఆరు నెలల ముందు ఇచ్చిన ఆదేశాలు కాగా నిబంధనల మేరకు పోస్టింగ్ ఆర్డర్ అందుకున్న ఏ కాంట్రాక్ట్ ఉద్యోగి అయిన వచ్చిన ఉద్యోగంలో చేరడానికి సంవత్సరం కాలం మాత్రమే అవకాశం ఉంటుందని తెలిసింది అయితే అందులోపల విధుల్లో చేరకుంటే ఆ పోస్టింగ్ యధావిధిగా రద్దు అవుతుంది అయితే అలాంటి పోస్టింగ్ను ఇతగాడు ప్రస్తుతం తన పైరవీల తద్వారా నియమించడం వెనక ఇతని అవనితి బాగోతం ఎంత మేరకు ఉంటుందో అలాగే పలు రకాల దినపత్రికల పేరుతో పత్రికలకు ఇచ్చింది గోరంతయితే శాఖ నుండి గతవారం కొండంత నిధులను వసూలు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలపై మరో సంచికలో నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందు తీసుకురానున్నది.

# పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

భారతీయ జనతా పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె స్థానిక ఎన్పీసీ పెవిలియన్‌లో జరిగిన చిత్తూరు జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో తొలుత మురుకంబట్టు జంక్షన్ లో చిత్తూరు నార్త్ మండల అధ్యక్షులు లితీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిజెపి జెండాను ఆవిష్కరించారు. దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ దేశం అన్ని విధాల అభివృద్ధి సాధించాలంటే మోడీ నాయకత్వం అవసరం ఎంతైనా ఉందన్నారు. గత రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా దేశాభివృద్ధికి మోడీ చేసిన సేవలు అమోఘమన్నారు. మరో 10 సంవత్సరాల పాటు నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో పార్టీ యువత విభాగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ఉందన్నారు. అనంతరం చిత్తూరు నార్త్ మండల బిజెపి అధ్యక్షులు లితీష్ కుమార్ మాట్లాడుతూ కింది స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరికి హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే మురకంబట్టులోని టిడిపి, వైసిపికి చెందిన యువ నాయకులు అరుణ్, సాయిలోకేష్, శ్రీనాథ్,



ప్రసాద్, శ్యామ్, అఖిల్, మదన్, సాదిక్ భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి పురందేశ్వరి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పురందేశ్వరిని మురకం బట్టు చెందిన చిన్నితో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవికుమార్, చిత్తూరు పార్లమెంటరీ పార్టీ మాజీ అధ్యక్షులు రాజేంద్రనాయుడు, నార్త్ మండల ఉపాధ్యక్షులు పూర్ణచంద్ర, ప్రధాన కార్యదర్శి గోకుల్ యాదవ్, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వైష్ణవి దేవికి విశేష అలంకరణ



**చౌడేపల్లిరూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపటల్లో వెలసిన స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకరాలు శ్రావణి ఆధ్వర్యంలో ఉదయాన్నే వివిధ జలాలతో అభిషేకము పుష్పాలతో అలంకరణ రావించారు పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## పోస్ట్ కృష్ణమూర్తిని సందర్శించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** ఇటీవల తపాలా శాఖలో పదవీ విరమణ చెందిన పోస్ట్ కృష్ణమూర్తి ఇంటినీ మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సందర్శించారు కృష్ణమూర్తి దంపతులను సన్మానించారు పదవీ విరమణ వయసుకే గాని మనసుకు కాదన్నారు పోస్ట్ మాన్‌గా కృష్ణమూర్తి చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప జడ్పిటిసి దామోదర్ రాజు చౌడేపల్లి మాజీ ఎంపీపీలు కూరపర్తి అంజిబాబు రుక్మిణమ్మ ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్ వైకాపా నాయకులు కృష్ణమూర్తి కొండవీటి నాగభూషణం, కదిరి అహ్మద్, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శెట్టి గుంట ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన జనసేన నాయకుడు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** మండలం లోని అన్నూరు పంచాయతీలో ఉన్న శెట్టిగుంట గిరిజన కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ పాఠశాలను సందర్శించి, విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించి, వారి ప్రతిభను పరీక్షించి, వారి సంతోషాన్ని వ్యక్తపరిచి, పాఠశాలలో 10 మంది విద్యార్థులు చదువుతుండగా, ఈరోజు ఒకరు గైర్హాజరు కావడం జరిగింది. విద్యార్థుల ప్రతిభను చూసి మురిసిపోయిన యుగంధర్ పాఠశాలకు ఈరోజు హాజరైన మొత్తం తొమ్మిది మంది విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 500 రూపాయలు (మొత్తం 4500) బహుమతిగా ఇవ్వడం జరిగింది. గిరిజన ప్రాంత పిల్లలు మంచి పరిశుభ్రతను పాటిస్తూ.. తెలుగు, ఇంగ్లీషు, గణితంలో మంచి ప్రావీణ్యత కలిగి ఉన్నారని, ఇలాగే ఉన్నత చదువులు కూడా చదువుకొని అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఒకరు పెద్దయితే నాకు మంచి రైతావ్వాలని ఉంది అనగా అతని ప్రత్యేకంగా అభినందించి వెళ్లారు. పాఠశాల ఉపాధ్యాయు లైన యువరాజు పనితీరుని ప్రశంసించారు.



# మహాధర్నాన్ని జయప్రదం చేయండి

**నగరి, మేజర్‌న్యూస్:** అంగన్వాడి కార్యకర్తలకు జీతాలు పెంచి అంగన్వాడి యొక్క సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ పదో తారీఖున చలో విజయవాడలో జరుగు మహాధర్నాన్ని జయప్రదం చేయాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపు నిచ్చారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని గతంలో సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం చర్చలు సందర్భంగా కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది వేతనాలు కూడా 2024 జూలైలో పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ గత ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనందున సమ్మె సందర్భంగా అప్పటి ప్రతిపక్ష నాయకులుగా ఉన్నటువంటి



చంద్రబాబు నాయుడు అంగన్వాడీ కార్యకర్తల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి మేము అధికారానికి వస్తే జీతాలు పెంచి మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా నూటికి 95 మంది కార్మికులు ఉద్యోగస్తులందరూ కూటమి ప్రభుత్వానికి ఓటు వేయడం జరిగింది అధికారం చేపట్టి తొమ్మిది నెలలకు కావస్తున్న ప్రభుత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కనీసం స్పందించలేదు .ప్రభుత్వంలో కదలిక రావాలని ఈనెల 10వ తారీఖున అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర కార్మిక సంఘాలైన సిఐటియు ఏఐటియుసి ఐఎఫ్టియు మూడు యూనియన్ల ఆధ్వర్యంలో చలో విజయవాడకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచుతామని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అంగనవాడి కార్యకర్తలను స్థానిక ఉన్న పీడీ సిడిపివోలు సూపర్వైజర్లు ప్రతి నెల 31తారీకు లోపు సెక్టార్ మీటింగ్లు జరుగుతున్నాయి ఇది ఆనవాయితీగా జరిగే మీటింగ్లో కానీ చలో విజయవాడకు పిలుపు ఇచ్చిన తర్వాత ఈనెల 10వ తారీఖున సెక్టార్ మీటింగ్ ఉంది అందరూ రావాలని నోటీసులు ఇవ్వడాన్ని ఏఐటియుసిగా తీవ్రంగా ఖండిస్తున్నాం. అంగన్వాడి కార్యకర్తలను భయాందోళనలకు గురి చేసే విధంగా అధికారుల వైఖరి ఉన్నది. ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకొని అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వారి సమస్యలు పరిష్కరించే దానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శాసన మండలిలో అంగన్వాడి వాళ్లకి శ్రీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు పరిష్కరించడానికి ముందుంటామని అంగన్వాడీ కార్యకర్తలకు మట్టి ఖర్చులు కింద పదైదు వేలు,అంగన్వాడి కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద లక్ష రూపాయలు ఆయమ్మలకి 40,000/- వేలు ,అంగన్వాడి టీచర్లో వయోపరిమితిని 60 నుంచి 62 పెంచుతామని ప్రకటించడం జరిగింది. కానీ గత ప్రభుత్వంలోని హామీలు ఇవ్వడం జరిగింది. హామీలను అమలుపరుస్తూ వేతనాలు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులను పిలిచి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఏఐటీయుసీగా డిమాండ్ చేస్తున్నాము.




## మహిళా శక్తి ప్రపంచానికి ఆదర్శం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సంయుక్తంగా శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో పురుషులకు సమానంగా రాణిస్తున్నారని, శ్రీ శక్తి ప్రపంచానికి ఆదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మహిళా డాక్టర్లు గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తి, అనస్థటిస్ట్ డాక్టర్ శృతి, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ శృతి భాగ్యం ముఖ్య అతిథులుగా పాల్గొని వారు ఈ స్థాయికి రావడానికి సల్పిన కృషిని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్రాయింగ్ మరియు పెయింటింగ్ కాంపిటీషన్లో ఉత్తీర్ణులైన విద్యార్థినిలు ఎం జ్ఞాన ప్రసన్న, ఎన్ మానస, మీ పూర్ణిమ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సిఎన్ లతా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి తదితర అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఆదేశాలతో ఈద్గా పనులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తిలో రంజాన్ మాసంలో ముస్లిమ్స్ మైనారిటీ సహోదరులు కోసం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈద్గా నిర్మాణం చెపెట్టినారు మైనారిటీ లీడర్ షేక్ జహీర్ అహమద్ తన వంతు భాద్యతగా ఈద్ గా పనుల కోసం 40 సిమెంట్ బస్తాలు పట్టణ అధ్యక్షులు విజయ కుమార్ సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంట రమేష్, విజయ్, జీలాన్ భాయ్,అబ్దుల్ కరీం, బషీర్ భాయ్ , బ్యాంకు కరీం,అంజద్ భాయ్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్ న్యూస్:** పిచ్చాటూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోమండల విద్యాశాఖ అధికారిని కె .హేమమాలిని అధ్యక్షతన మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో మహమ్మద్ రఫీ కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బాలికలు మహిళలు ఆరోగ్య సంరక్షణ కార్మికులు సంరక్షకులు ఆవిష్కర్తలు సమాజ నిర్వాహకులుగా మారిన వైనాన్ని ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిందన్నారు. మహిళలపై హింస నిర్మూలించడం కోసం సాంఘిక దురాచారాలపై అవగాహన కల్పించి మహిళలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటిద్దాం. మహిళా సమానత్వమే అందరికీ హితం అని ఎంఈఓ తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను మహిళా మహారాణులుగా పేర్కొంటూ సన్మానించారు . ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

